
# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

బుధవారం | 5 నవంబర్ 2025 | పేజీలు 8

GOVERNMENT OF TELANGANA STATE
POLICE DEPARTMENT

Office of the
Jt. Commissioner of Police
Traffic,Cyberabad

No.143/T2/Jt.CP-Tr/Cyb/2025 — Date:03.11.2025.

TRAFFIC ADVISORY

Traffic Advisory in view of the ongoing steel bridge construction work on Pipe Line Road, Jeedimetla, the following traffic restrictions and diversions are in place to ensure public safety and smooth traffic flow.To facilitate seamless flow of traffic, this notice serves to inform that Congestion expected atthefollowing routestill the completion of work starting from03.11.2025 onwards.

The following traffic advisory issued for the convenience of the general public.

| S. No | Effected Route | Alternate Routes | Time period |
|---|---|---|---|
| 1 | SaiKanta towards Subash Nagar-Suchitra, Kompally under Jeedimetla Traffic PS limits | The Traffic coming from Gajularamaram, Shapur Nagar, Rangabhujanga towards Suchitra will be diverted at SaiKanta Junction – Take Right – Ayodya Nagar Junction (Quthbullapur (v)) – Suchitra. | Round the clock till the completion of work |
| | | The Traffic coming from Gajularamaram, Shapur Nagar, Rangabhujanga towards Kompally will be diverted at SaiKanta Junction– Take left – Subash Nagar-Dulapally Industrial are-Dulapally Village – Kompally. | Round the clock till the completion of work |
| 2 | Mayuri Bar towards Jeedimetla Road | From Mayuri Bar, take a right turn towards Subhash Nagar Last Bus Stop - take a left turn onto Pipe Line Road or take a right turn towards ILA to proceed towards Jeedimetla Road.<br>From Indriya Jewellers lane (Medvan Hospital raod near Pista House), Old Divan Daba road towards Pipeline Road into Jeedimetla PS limits, it is requested to choose Suchitra Road or Dhoolapally Village Road to travel to Jeedimetla Road | Round the clock till the completion of work |

**Road Closure Details:**

- Pipe Line Road is closed for all heavy vehicles at the Home lane shop(near Pista House) at the entry point of pipe line road.
- The road is completely closed at Mayuri Bar T Jn towards pipe line, JeedimetlaRoad, it is 200 meters from proposed steel bridge place.

ట్రాఫిక్ అడ్వైజరీ..

- 2022లో జీహెచ్ఎంసి, "స్ట్రాటజిక్ రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్" రోడ్డు మంజూరు..
- స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలవుతాయన్న సిఐ..
- వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, సహకరించాలని ప్రకటన..
- పనులు కొనసాగే ప్రాంతంలో అనవసర ప్రయాణం రద్దు చేసుకోవాలని సూచన..
- ట్రాఫిక్ ప్రభావిత ప్రాంతాలు పోలీసుల సూచనలను అనుసరించాలి..
- జీడిమెట్ల జంక్షన్, ఐడీఏ పరిసరాలు మేడ్చల్ హైవే సమీపంలో రోడ్లు..
- గణపతి నగర్ పరిసరాలు, సూరారాం-జీడిమెట్ల మధ్య రూట్‌లో మార్పులు..

# జీడిమెట్ల పైపులైన్ రోడ్డులో..!
# స్టీల్‌బ్రిడ్జ్ నిర్మాణ పనులు..!

-2లో

## ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ..! వాహనాల దారి మళ్ళింపుపై ఇన్‌స్పెక్టర్ సూచనలు..

**జీడిమెట్ల-మేడ్చల్ రహదారికి వెళ్ళేదారిలో స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణానికి,2022లోనే ఎస్.ఆర్.డి.పి (వ్యూహాత్మక రహదారి అభివృద్ధి ప్రణాళిక) నిధులు రూ.56 కోట్లు మంజూరు అయినప్పటికీ..! నిర్మాణ పనులు ప్రారంభించడంలో జాప్యం అయింది.. 4 లైన్‌ల స్టీల్ బ్రిడ్జ్ ప్రతిపాదనలు ఉండటంతో, కొన్ని భవన నిర్మాణాలు అడ్డంకిగా మారాయి.. మరోవైపు నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో ఫాక్స్‌సాగర్ నాలాపై ఉన్న ఈ చిన్న "న్యారో బ్రిడ్జ్" అత్యంత పురాతనమైనది కూడా, కావడంతో, తీవ్రంగా ట్రాఫిక్ జామ్ సమస్యలు ఎదురయ్యేవి.. ఎట్టకేలకు స్పందించిన జీహెచ్ఎంసి కమిషనర్ పనులు ప్రారంభించారు.. ఈ నేపథ్యంలో పలు ప్రాంతంలో ట్రాఫిక్‌కి అంతరాయం ఏర్పడకుండా..! ట్రాఫిక్ మళ్ళింపు ప్రక్రియకు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు ఆక్షలు విధించారు..**

**జీడిమెట్ల, పెన్ పవర్, నవంబర్ 4:**

జీడిమెట్ల పైప్ లైన్ రోడ్డులో జరుగుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనుల దృష్ట్యా, ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా, జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు.. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, దారి మళ్లింపు అమలు చేస్తున్నట్లు జీడిమెట్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నర్సిమ్మరావు, ఓ ప్రకటన జారీ చేశారు.. 03.11.2025 నుండి ప్రారంభమయ్యే పనులు పూర్తయ్యే వరకు పోలీసులు సూచించిన మార్గాల్లో రద్దీ ఉంటుందని తెలియజేశారు.. వాహన దారుల సౌలభ్యం కోసం, ట్రాఫిక్ మళ్ళింపు ప్రక్రియను విడుదల చేశారు.. జీడిమెట్ల ట్రాఫిక్ పీఎస్ పరిధిలోని సుభాష్ నగర్-సుచిత్ర, కొంపల్లి వైపు సాయికాంత గాజులరామరం, షాపూర్ నగర్, రంగభుజంగ నుండి సుచిత్ర వైపు వచ్చే ట్రాఫిక్‌ను సాయికాంత జంక్షన్ నుండి కుడివైపుకు – అయోధ్య నగర్ జంక్షన్ (కుత్బుల్లాపూర్ (V)) – సుచిత్ర వద్ద మళ్లిస్తారు..

పని పూర్తయ్యే వరకు 24 గంటలూ

గాజులరామరం, షాపూర్ నగర్, రంగభుజంగ నుండి కొంపల్లి వైపు వచ్చే ట్రాఫిక్‌ను సాయికాంత జంక్షన్ – ఎడమవైపుకు – సుభాష్ నగర్–దూలపల్లి ఇండస్ట్రియల్ ఏరియా–దూలపల్లి గ్రామం కొంపల్లి వద్ద మళ్లిస్తారు..

మయూరి బార్ జీడిమెట్ల రోడ్డు వైపు, మయూరి బార్ నుండి, సుభాష్ నగర్ చివరి బస్ స్టాప్ వైపు కుడివైపుకు – పైప్ లైన్ రోడ్డులో ఎడమవైపుకు లేదా ఐలా వైపు కుడివైపుకు జీడిమెట్ల రోడ్డు వైపు వెళ్లడానికి మళ్లిస్తారు.. ఇంద్రియ జ్యువెలర్స్ లైన్ (పిస్తా హౌస్ దగ్గర మెడ్విన్ హాస్పిటల్ రోడ్), ఓల్డ్ దివాన్ డాబా రోడ్డు నుండి పైప్‌లైన్ రోడ్డు వైపు జీడిమెట్ల పీఎస్ పరిధిలోకి, జీడిమెట్ల రోడ్డుకు ప్రయాణించడానికి సుచిత్ర రోడ్డు లేదా ధూలపల్లి గ్రామ రోడ్డును ఎంచుకోవాలని సూచించారు.. రోడ్డు మూసివేత వివరాలు:

పైప్ లైన్ రోడ్డు ప్రవేశ స్థలం వద్ద హోమ్ లేన్ షాప్ (పిస్తా హౌస్ సమీపంలో) వద్ద అన్ని భారీ వాహనాలకు పైప్ లైన్ రోడ్డు మూసివేయబడింది.. మయూరి బార్ టి జంక్షన్ వద్ద పైప్ లైన్, జీడిమెట్ల రోడ్డు వైపు రోడ్డు పూర్తిగా మూసివేయబడింది, ఇది స్టీల్ బ్రిడ్జి పనులు జరిగే స్థలం నుండి 200 మీటర్ల దూరంలో ఉందని సూచించారు..



నర్సిమ్మరావు.. జీడిమెట్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

# బ్రేక్ వేయకపోవడంతోనే దారుణం?

## మీర్జాగూడ ప్రమాదంపై వివిధ శాఖల దర్యాప్తు


## టిప్పర్ డ్రైవర్ లైసెన్స్‌ను పరిశీలిస్తున్న అధికారులు



**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడలో సోమవారం జరిగిన దారుణ రోడ్డు ప్రమాదానికి కారణాలపై పోలీసు, రవాణా శాఖల దర్యాప్తు మొదలైంది. టిప్పర్ డ్రైవర్ గుంతను తప్పించబోయి ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ఘటనలో 19 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. బస్సును ఢీకొట్టడానికి ముందు బ్రేక్ వేయకపోవడంతోనే ప్రమాదం జరిగి ఉండొచ్చని

-2 లో

# ఫేక్ సర్వేలను ప్రజలు నమ్మరు..
# జూబ్లీహిల్స్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే







**హైదరాబాద్ పెన్ పవర్:** జూబ్లీహిల్స్ లో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్. ప్రతిపక్షాలు చేయించే ఫేక్ సర్వేలను ప్రజలు నమ్మరని..

గ్రౌండ్ లో కాంగ్రెస్ కి బలం ఉందని చెప్పారు. జూబ్లీహిల్స్ లో గెలిచేది కాంగ్రెస్సేనని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో 150 కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయని తెలిపారు నవీన్. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులను చూసి ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ కి ఓటు వేస్తామంటున్నారని చెప్పారు. గత పదేళ్లుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు నవీన్ యాదవ్. మూడు సార్లు అవకాశం ఇచ్చినా మాగంటి గోపినాథ్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. సీఎం రేవంత్ రోడ్ షో లకు మంచి స్పందన వస్తుందన్నారు.

-2 లో

# జీడిమెట్ల పైపులైన్ రోడ్డులో..! స్టీల్‌బ్రిడ్జ్ నిర్మాణ పనులు..!

## ఆకుల సతీష్ టీమ్ హర్షం వ్యక్తం..



పలుమార్లు కుత్బుల్లాపూర్ సర్కిల్-25 ప్రజావాణిలో ఆకుల సతీష్ టీమ్ ఫిర్యాదు.. ఫైల్‌ఫోటో..




సంబంధిత బ్రిడ్జ్ వద్ద ఆకుల సతీష్ టీమ్ ధర్నా..ఫైల్‌ఫోటో..

జీడిమెట్ల షాపూర్ నగర్ నుండి, నాగపూర్ హైవే మేడ్చల్ రహదారిని కలిపే మార్గంలో, చారిత్రక ఫాక్స్‌సాగర్ నాలాపై, దృఢత్వం కోల్పోయిన పురాతన బ్రిడ్జ్, తొలగించి, నాలుగు లైన్‌ల స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణానికి, 2022 లోనే "స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్(ఎస్ఆర్‌డిపి) "వ్యూహాత్మక రహదారి అభివృద్ధి ప్రణాళిక" నిధులు రూ.56 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది.. మూడేళ్ళు గడిచినా బ్రిడ్జ్ పనులు ప్రారంభించలేదు.. నిధులు మంజూరు చేసినప్పటికీ..! పనుల జాప్యం స్థానికులకు, వాహన దారులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.. దీంతో ఆకుల సతీష్ టీమ్ పలుమార్లు కుత్బుల్లాపూర్ జీహెచ్‌ఎంసి సర్కిల్-25 డిప్యూటీ కమిషనర్‌కి..! జీహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదులు సమర్పించి, దర్నాలు కూడా చేపట్టారు..! స్పందించిన అధికార యంత్రాంగం ఎట్టకేలకు బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభించడానికి, జీహెచ్‌ఎంసి ఉత్తర్వులు జారీచేసింది.. ఈ సందర్భంగా ఆకుల సతీష్ టీమ్ తమ ఫిర్యాదులకు స్పందించి, పనులు ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ నేపథ్యంలో జీడిమెట్ల- మేడ్చల్ ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటించాలని, ఆ మార్గలో అంతరాయం ఏర్పడకుండా, సహకరించాలని ఆకుల సతీష్ మీడియా ద్వారా ప్రకటన చేశారు.

# బ్రేక్ వేయకపోవడంతోనే దారుణం?

- మొదటి పేజి తరువాయి

అంచనా వేస్తున్నారు. టిప్పర్‌లో పరిమితికి మించి కంకర లోడుతోపాటు అతివేగంతో... ఒక్కసారిగా కుడివైపు తిప్పడంతో అదుపుతప్పి నియంత్రణ కోల్పోయినట్లు విశ్లేషిస్తున్నారు. బస్సును టిప్పర్ ఢీకొట్టిన తర్వాత 50–60 మీటర్ల దూరం వరకు ఈడ్చుకెళ్లింది. దీన్నిబట్టి బ్రేక్ వినియోగించకపోవడం లేదంటే పడకపోవడం జరిగి ఉండొచ్చని భావిస్తున్నారు. టిప్పర్‌ను రవాణా శాఖ అధికారులు పరిశీలించారు. యజమాని లచ్చునాయక్ ఈ ఏడాదే దాన్ని కొనుగోలు చేసినా.. బ్రేకులు ఎలా పనిచేస్తున్నాయనే కోణంలో ఆరా తీస్తున్నారు. డ్రైవర్ ఆకాశ్ ధన్య కాంబ్లే(23)కు లైసెన్స్ ఉందని అధికారులు చెబుతున్నారు. టిప్పర్ నడపాలంటే హెవీ మోటార్ లైసెన్స్ ఉండాలి. అతను మహారాష్ట్రలోని నాందేడ్‌లో లైసెన్స్ తీసుకున్నాడు. దాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు అది... అసలైనదేనా అని నిర్ధారించుకోవడానికి మహారాష్ట్ర అధికారుల్ని సంప్రదిస్తున్నారు. ప్రమాదం జరిగినప్పుడు వాహనం ఎంత వేగంతో ఉందో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు ఓ అధికారి తెలిపారు.

### నోరు, ముక్కు భాగాల్లో దుమ్ము

ప్రమాదంలో మరణించిన 19 మందిలో 17 మంది నోరు, ముక్కులో కంకర దుమ్ము ఎక్కువగా ఉన్నట్లు పోస్టుమార్టం చేసిన వైద్యులు పేర్కొన్నారు. గాయపడిన 24 మందికి చికిత్స కొనసాగుతోంది. ఐదుగురి పరిస్థితి కొంత విషమంగా ఉన్నా... క్రమంగా కోలుకుంటున్నారు. చేవెళ్లలోని పీఎంఆర్ ఆసుపత్రిలో 14 మంది... వికారాబాద్‌లోని ప్రభుత్వాసుపత్రిలో 10 మంది చికిత్స పొందుతున్నారు. కోలుకున్న బాధితుల నుంచి వాంగ్మూలం సేకరిస్తామని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో ఆర్టీసీ బస్సు, టిప్పర్ డ్రైవర్లు ఇద్దరూ మరణించడంతో బాధితుల వాంగ్మూలం కీలకంగా మారనుంది. వారిద్దరూ ఒకవేళ డ్రంకెన్ డ్రైవ్ చేశారేమో అనే అనుమానంతో వారి రక్త నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. ఫలితాలు రావాల్సి ఉంది.

### ప్రమాదాలు జరగకుండా చర్యలు –డీజీపీ

మీర్జాగూడ దగ్గర ప్రమాద స్థలిని డీజీపీ శివధర్‌రెడ్డి, శాంతి భద్రతల విభాగం అదనపు డీజీ మహేశ్ భగవత్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి మంగళవారం పరిశీలించారు. చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో వైద్యులతో మాట్లాడారు.

అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ... "పోలీస్ అకాడమీ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణకు మార్గం సుగమమైంది. పనులు పూర్తయ్యే వరకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో పరిశీలిస్తున్నాం. మలుపుల దగ్గర సమస్యలను గుర్తిస్తున్నాం. రహదారి ప్రమాదాల నివారణకు వచ్చే నెల నుంచి 'అరైవల్' పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. వాహనదారుల్లో ఎక్కువ మంది 'డిఫెన్సివ్ డ్రైవింగ్'ను పాటించడం లేదు. రహదారి పరిస్థితి, ఇతర వాహనాలు ఎలా వస్తున్నాయో అంచనా వేస్తూ డ్రైవింగ్ చేయాలి" అని సూచించారు.

# ఫేక్ సర్వేలను ప్రజలు నమ్మరు.. జూబ్లీహిల్స్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

- మొదటి పేజి తరువాయి

మైనార్టీలు అంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ కు సపోర్ట్ చేస్తున్న ఎంఐఎంకు ధన్యవాదాలు తెలిపారు నవీన్ యాదవ్. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. స్థానికుడిని కాబట్టి దగ్గరుండి ప్రజల సమస్యలు తీరుస్తానన్నారు. జూబ్లీహిల్స్ లో ప్రధాన పోటీ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి మధ్యే ఉండనుంది. సిట్టింగ్ సీటు దక్కించుకోవాలని బీఆర్ఎస్, జూబ్లీహిల్స్ లో గెలవాలని అధికార పార్టీ, సత్తా చాటాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పోలింగ్ .. 14న కౌంటింగ్ జరగనుంది.

# ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వండి

**ఖమ్మం: పెన్ పవర్:**గడిచిన నాలుగేళ్లుగా ఉన్నత విద్యాసంస్థల్లో విద్యానభ్యసిస్తున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో ప్రవేటు విద్యాసంస్థలు సమ్మెకు దిగాయి. తమకు రావాల్సిన ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించేవరకు తమ సమ్మె కొనసాగుతుందని విద్యాసంస్థల అధినేతలు స్పష్టం చేస్తున్నారు..ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలల్లో పనిచేసే సిబ్బంది, అధ్యాపకుల జీతాలు చెల్లించలేని పరిస్థితిలోకి వెళ్లామని,బకాయిలు ఇచ్చే వరకు తాము సమ్మె విరమించమని ఖమ్మం జిల్లా కళాశాల యజమానులు వాపోయారు.. ఎన్నో నష్టాలు అనుభవిస్తూ ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చుడం కోసం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరిగింది . కానీ ప్రభుత్వం మాకు రావలసిన బకాయిల ను ఇవ్వకుండా ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుందని . అనేక విద్యాలయాలు మూతపడుతున్నాయి అని కరోనా సమయంలో కూడా నాణ్యమైన విద్య అందించాం అని . ప్రభుత్వాలు విద్యార్థుల చదువుల గురించి ఆలోచించి త్వరగా రావలసిన బకాయిలు విడుదల చేయాలి అని లేకుంటే ఈ బంధు కొనసాగుతుంది అని వాపోయారు..

# చేవెళ్ల బస్సు ప్రమాదం.. సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్

**డిసెంబర్ 15వ తేదీ లోపు నివేదిక సమర్పించాలని ఆదేశం**

**రవాణా శాఖ, హోంశాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు**

**నివేదిక పంపాలని కలెక్టర్, ఆర్టీసీ ఎండీలకు కూడా ఆదేశం**



హైదరాబాద్ పెన్ పవర్:రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం స్పందించింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ గేటు వద్ద కంకర లోడుతో వస్తున్న టిప్పర్... బస్సును ఢీకొనడంతో 19 మంది దుర్మరణం చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, డిసెంబర్ 15వ తేదీలోపు సమగ్ర నివేదికను అందజేయాలని ఆదేశించింది.ఈ మేరకు రవాణా శాఖ, హోం శాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీలను సైతం నివేదిక పంపాలని ఆదేశించింది. ప్రమాద సమయంలో ట్రక్కులోని కంకర బస్సులోని ప్రయాణికులపై పడటంతో ఊపిరాడక వారు మృతి చెందారు.

# చేవెళ్ల బస్సు ప్రమాదం... బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు



- బస్సు ప్రమాదానికి ప్రధాన కారణం రియల్ ఎస్టేట్ అన్న ఎంపీ
- 2016లో బీజాపూర్ జాతీయ రహదారిని ప్రకటించారన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- రియల్ ఎస్టేట్ కోసం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం భూసేకరణ చేయకుండా వదిలేసిందన్న ఎంపీ

హైదరాబాద్ పెన్ పవర్:రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బస్సు ప్రమాదంపై బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఈ దుర్ఘటనకు రియల్ ఎస్టేట్ ప్రధాన కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రమాదానికి పరోక్షంగా చాలామంది కారకులని ఆయన పేర్కొన్నారు. 2016లో బీజాపూర్ జాతీయ రహదారిని ప్రకటించినప్పటికీ, రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం భూసేకరణ చేయకుండా వదిలేసిందని ఆయన ఆరోపించారు.నాడు బీఆర్ఎస్ లో ఉండి, నేడు కాంగ్రెస్ లో కొనసాగుతున్న గడ్డం రంజిత్ రెడ్డి కంపెనీల కోసం చేవెళ్ల రహదారి అలైన్‌మెంట్‌ను మార్చారని ఆయన ఆరోపించారు. భూసేకరణ చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన అన్నారు. బస్సు ప్రమాదానికి వంద శాతం గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే బాధ్యత అని ఆయన ఆరోపించారు. నాయకుల రియల్ ఎస్టేట్ దాహానికి ప్రజలు బలి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# మరో బస్సు ప్రమాదం.. వికారాబాద్‌లో సిమెంట్ లారీని ఢీకొట్టిన కర్ణాటక బస్సు

- కలబురిగి నుంచి తాండూరు వైపు వెళుతున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు
- ఎదురుగా వస్తున్న సిమెంట్ లారీని ఢీకొట్టిన బస్సు
- ఒక ప్రయాణికుడి తలకు గాయం
- డ్రైవర్, కండక్టర్‌లకు స్వల్ప గాయాలు



హైదరాబాద్ పెన్ పవర్:తెలుగు రాష్ట్రాల్లో వరుసగా జరుగుతున్న బస్సు ప్రమాదాలు ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. నిత్యం ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదం జరుగుతుండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. కర్నూలు, చేవెళ్ల బస్సు ప్రమాదాలు ఘటనలు మరవకముందే తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్ జిల్లాలో మరో బస్సు ప్రమాదం సంభవించింది. వికారాబాద్ జిల్లాలోని తాండూరు వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. కర్ణాటకలోని కలబురిగి నుంచి తాండూరు వైపు వెళుతున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు, ఎదురుగా వస్తున్న సిమెంట్ లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒక ప్రయాణికుడికి తలకు గాయమైంది. బస్సు డ్రైవర్, కండక్టర్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని, వాహనాలను తొలగించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

## ఫ్యామిలీ పెన్షన్ పై ఉత్తర్వులు.

జగిత్యాల పెన్ పవర్:ఉద్యోగ విరమణ తరువాత వివాహం చేసుకుంటే ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వ బడదని రాష్ట్ర ప్రభుత్వం వివరాణాత్మక ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు.ప్రభుత్వ జీ. వో.ఎమ్మెస్. నెంబర్.335 కు సవరణ చేస్తూ ఈ ఉత్తర్వులు మెమో. నెంబర్.149 ద్వారా ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వుల వివరాలను పెన్షనర్ల సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు.

## రోడ్డు విస్తరణ చేయకపోతే సెక్రటేరియట్ ముట్టడి

హైదరాబాద్ పెన్ పవర్:బీజాపూర్ హైవే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించకుంటే పార్టీలకు అతీతంగా తెలంగాణ సెక్రటేరియట్ ముట్టడిస్తామని తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హెచ్చరించారు. వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను అయన పరామర్శించారు. అక్కడి డాక్టర్లతో మాట్లాడి బాధితుల పరిస్థితిని తెలుసుకున్నారు.

## పత్తి కొనుగోలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి





హైదరాబాద్ పెన్ పవర్: పత్తి కొనుగోలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.ఎమ్మిగనూరు పరిధిలో నగర శివార్లలో ఉన్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ కు వివరించారు.కలెక్టర్ స్పందించి స్లాట్ బుకింగ్ లో వస్తున్న సాంకేతిక సమస్యలు, తేమ శాతం వంటి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.పత్తి తేమశాతం (మాయిశ్చరైజేషన్) 20 శాతం వరకు సీసీఐ కొనుగోలు చేయాలని ఇప్పటికే లేఖ రాశాం. ప్రస్తుతం 12% వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. 13% నుండి 14% తేమ ఉన్న పత్తిని సీసీఐ కొనుగోలు చేయాలని సూచించాం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లు

**పరిశీలించిన కలెక్టర్**

హైదరాబాద్ పెన్ పవర్:విశాఖ వేదికగా ఈ నెల 14, 15వ తేదీల్లో జరగనున్న ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సదస్సు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను జేసీ మయూర్ అశోక్ తో కలిసి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. ఏర్పాట్లు కు సంబందించిన పలు సూచనలు అధికారులకు జారీ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు అడుగడుగునా అవమానాలు

## దళిత సమాజం తీవ్రం ఆగ్రహం

**హైదరాబాద్ నవంబర్ 4 పెన్ పవర్:**
సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మరోసారి అవమానం జరిగింది. ఆయన శాఖలకు కోత విధించారు సీఎం రేవంత్. ప్రస్తుతం అడ్లూరి లక్ష్మణ్ వద్ద ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖలు ఉన్నాయి. ఇక మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో.. లక్ష్మణ్ శాఖలకు కోత పెట్టారు. మంత్రి అడ్లూరి వద్ద ఉన్న మైనార్టీ సంక్షేమ శాఖను అజారుద్దీన్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సీఎం రేవంత్ రెడ్డి వద్ద ఉన్న హోం శాఖ, మున్సిపాలిటీ, ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ శాఖల్లో ఏదో ఒకటి అజారుద్దీన్‌కు ఇవ్వొచ్చు కదా..? అని దళిత నేతలు నిలదీస్తున్నారు. దళిత మంత్రికి కేటాయించిన శాఖల్లోనే కోత విధించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు మంత్రి పదవులు ఇచ్చినట్టే ఇచ్చి.. అప్రాధాన్యత శాఖలను కేటాయిస్తుందని మండిపడుతున్నారు. ప్రాధాన్యం లేని శాఖలు ఇచ్చి.. తామేదో దళిత ఎమ్మెల్యేలకు మంచి చేసినట్లు కాంగ్రెస్ నాయకత్వం అభిప్రాయ పడడం సరికాదని దళిత నేతలు నిప్పులు చెరుగుతున్నారు.ఇక ఇవాళ తన శాఖల్లోని మైనార్టీ సంక్షేమ శాఖను అజారుద్దీన్‌కు కేటాయించి అడ్లూరి లక్ష్మణ్‌ను అవమానించారు. కొద్ది రోజుల క్రితం ఇదే మంత్రిని సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా బహిరంగంగా దూషించారు. అప్పుడు కూడా మంత్రి అడ్లూరి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు అడుగడుగునా అవమానాలు ఎదురవడాన్ని దళిత సమాజం తీవ్రంగా ఖండిస్తోంది.


# ప్రతి రోజు నాణ్యతతో కూడిన భోజనమును ప్రజలకు అందించాలి




**హైదరాబాద్ పెన్ పవర్:**
మంగళవారం అన్న క్యాంటీన్ లలో ప్రతి రోజు నాణ్యతతో కూడిన భోజనమును ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు...
మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ సమీపములో ఉన్న అన్న క్యాంటీన్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు..
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ల ద్వారా అందచేస్తున్న భోజనం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని కలెక్టర్ తెలిపారు.. అక్కడే భోజనం చేస్తున్న ఎమ్మిగనూరు చిన్న కమేలి విధికి చెందిన వలి బాషా, మహబూబ్ బాషా లతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఇక్కడికి వచ్చి భోజనం చేస్తారా?? భోజనం రుచిగా ఉంటుందా?? సరిపోయేంత భోజనం పెడుతున్నారా?? క్యాంటీన్ ను శుభ్రంగా ఉంచుతారా?? అనే విషయాలను కలెక్టర్ వారిని ఆరా తీశారు?? భోజనం రుచిగా పెడుతున్నారని, సరిపోయినంత పెడుతున్నారని, క్యాంటీన్ శుభ్రంగా ఉంచుతున్నారని, ప్రతిరోజు ఇక్కడే భోజనం చేస్తామని చాలా బాగుంటుందని కలెక్టర్ కి తెలిపారు..అనంతరం కలెక్టర్ నేరుగా భోజనం వండిస్తున్న ప్రదేశం వద్దకి వెళ్ళి అన్నం, పప్పు, సాంబార్, కర్రీ లను పరిశీలిస్తూ అక్కడే ఉన్న అన్న క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ వచ్చిన ప్రజలకు సరిపోయేంత భోజనం పెడుతున్నారా?? మధ్యాహ్నం భోజనం ఏ సమయానికి ఇక్కడికి వస్తుంది?? ప్రతి రోజు ఎంతమంది భోజనం చేస్తున్నారు?? కర్రీ సరిపోతుందా?? సమస్యలు ఏమైనా ఉన్నాయా?? అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు... అన్న క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నారని ఇదే విధంగా కొనసాగించాలని కలెక్టర్ అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు...
కార్యక్రమంలో ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# బహరేన్‌లో ఐదేళ్లుగా గల్ఫ్ కార్మికుడి మృతదేహం

**హైదరాబాద్ పెన్ పవర్:**
జిల్లాలోని మెట్ పల్లి పట్టణానికి చెందిన గల్ఫ్ కార్మికుడు శ్రీపాద నరేష్ ఐదేళ్ల క్రితం బహరేన్‌లో మృతి చెందగా, ఆయన మృతదేహం అక్కడి అతిశీతల శవాగారంలో ఇప్పటివరకు నిల్వ ఉంది. మృతదేహాన్ని భారతదేశానికి తరలించడం సాంకేతిక కారణాల వల్ల సాధ్యం కాదని బహరేన్‌లోని భారత రాయబార కార్యాలయం స్పష్టంచేసింది.
దీంతో బహరేన్‌లోనే అంత్యక్రియలు నిర్వహించేందుకు సమ్మతిస్తూ, మృతుని భార్య శ్రీపాద లత (మునికోట నాగమణి) నోటరీ అఫిడవిట్ (నిరభ్యంతర పత్రం) పై సంతకం చేశారు. తదుపరి చర్యల కోసం కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, సీఎం ప్రవాసీ ప్రజావాణి కార్యాలయాన్ని సందర్శించి, మృతుని సోదరుడు ధర్మపురి ఆనంద్ తో కలిసి అఫిడవిట్



పత్రాన్ని ప్రజావాణి ఇన్‌చార్జి డా. జి. చిన్నారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, “బహరేన్‌లోని భారత రాయబార కార్యాలయంతో తెలంగాణ ప్రభుత్వం సమన్వయం చేసుకొని, అక్కడే సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను” అన్నారు. మృతుడి సోదరుడు ధర్మపురి ఆనంద్ బహరేన్‌కి వెళ్లి అంత్యక్రియల్లో పాల్గొననున్నారు.
ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు నంగి దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, సామాజిక సేవకులు మొరపు తేజ, ఆకుల ప్రవీణ్, బొజ్జ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, బహరేన్‌లోని సామాజిక కార్యకర్తలు డి.వి. శివకుమార్, కోటగిరి నవీన్ కుమార్, నోముల మురళి భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేస్తూ, అంత్యక్రియలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు.

## బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై (జీహెచ్పిఆర్ఎస్సీఏ)ప్రతినిధుల మెమోరాండం

**హైదరాబాద్ పెన్ పవర్:**గ్రేటర్ హైదరాబాద్ ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాలల కరస్పాండెంట్ అసోసియేషన్ (జీహెచ్పిఆర్ఎస్సీఏ) ప్రతినిధులు బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి మెమోరాండం సమర్పించారు.
ప్రతినిధులు ట్రేడ్ లైసెన్స్, ప్రొఫెషనల్ ట్యాక్స్ మినహాయింపు, విద్యుత్ మరియు నీటి బిల్లులను వాణిజ్య వర్గం నుండి గృహ వర్గంగా మార్చడం, ఈటీఆర్ గడువును 10 నుంచి 20 సంవత్సరాలకు పెంచడం, 2009 తర్వాత స్థాపించబడిన పాఠశాలలకు ఫైర్ ఎన్వోసీ మినహాయింపు, సబ్సిడీ రుణాలు, సబ్సిడీ రేట్లలో పాఠ్యపుస్తకాల సరఫరా వంటి పలు ముఖ్య డిమాండ్లు చేశారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఏఐసీసీ సెంట్రల్ మెంబర్ మరియు తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జ్ విశ్వనాథ్ పాల్గొని, పాఠశాలల ప్రతినిధుల సమస్యలను శ్రద్ధగా విన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని భరోసా ఇచ్చారు.

## చేవెళ్ల బస్సు ప్రమాదాన్ని సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర హెచ్ఆర్సీ

**హైదరాబాద్ పెన్ పవర్:**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పరిధిలోని మీర్జాగూడ గేట్ వద్ద జరిగిన బస్సు ప్రమాదాన్ని రాష్ట్ర హెచ్ఆర్సీ సుమోటోగా స్వీకరించింది. ఈ ప్రమాద ఘటనపై డిసెంబర్ 15వ తేదీ లోపు నివేదిక సమర్పించాలని మానవ హక్కుల కమిషన్ ఆదేశించింది. రవాణా శాఖ, హోం శాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారిని, రంగారెడ్డి కలెక్టర్, ఆర్టీసీ ఎండీని నివేదిక పంపాలని హెచ్ఆర్సీ ఆదేశించింది.నిన్న మీర్జాగూడ వద్ద చోటు చేసుకున్న ప్రమాదంలో టిప్పర్, బస్సు డ్రైవర్లు ఇద్దరు సహా 19 మంది దుర్మరణం పాలైన సంగతి తెలిసిందే. తాండూరు నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును అతివేగంగా వచ్చిన కంకర టిప్పర్ బలంగా ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకున్నది. వికారాబాద్ జిల్లా తాండూరు డిపో ఆర్టీసీ బస్సు (టీఎస్ 34టీఏ6354) తాండూరు నుంచి తెల్లవారుజామున 4:30 గంటలకు 30 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరింది. మార్గంమధ్యలో వికారాబాద్ తదితర బస్టాప్‌లలో ఎక్కిన వారితో కలిపి మొత్తం 72 మంది ప్రయాణికులతో వెళ్తున్నది. చేవెళ్ల మండల పరిధిలోని మీర్జాగూడ గేట్ సమీపంలోని హైదరాబాద్–బీజాపూర్ హైవేపై చేవెళ్ల నుంచి వికారాబాద్‌కు కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ (టీజీ 06టీ3879) వాహనం ఎదురుగా అతి వేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీకొట్టి, దానిపై పూర్తిగా ఒరిగిపోయింది. దానిలో ఉన్న కంకరమొత్తం బస్సులోకి జా రింది. దీంతో ఆర్టీసీ బస్సు కుడివైపున 8 వరుసల సీట్లు పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి. ఆ సీట్లలో కూర్చున్న కొందరు ప్రయాణికులు బలమైన గాయాలతో మరణించగా, మరికొందరు కంకరలో కూరుకుపోయి ఊపిరాడక విలవిల్లాడుతూ చనిపోయారు. బస్సు డ్రైవర్‌తోపాటు టిప్పర్ డ్రైవర్ కూడా దుర్మరణం చెందారు. వీరితోపాటు 17 మంది ప్రయాణికులు ప్రాణాలొదిలారు. మృతుల్లో 12 మంది మహిళలు ఉండగా, ఆరుగురు పురుషులు, 10 నెలల చిన్నారి ఉన్నారు. మరో 25 మంది కి తీవ్రగాయాల పాలయ్యారు.

## ఛత్తీస్గఢ్లో ఘోర రైలు ప్రమాదం

హైదరాబాద్ పెన్ పవర్:ఛత్తీస్ గడ్ లో రెండు రైళ్ల ఢీ కొన్న ఘటనలో పలువురి మృతి చెందారు. బిలాస్పుర్లో గూడ్స్ రైలును ప్యాసింజర్ రైలు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఆరుగురు మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం వుంది.

## ఫీజు బకాయిలకోసం ఉన్నత విద్యామండలి ముట్టడి

హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యా మండలిని ముట్టడించి ఆందోళన చేపట్టారు. తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ముట్టడిలో విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని, ఆంక్షలు, కోతల పేరుతో ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని క్రమంగా ఎత్తివేయాలనే కుట్ర జరుగుతోందని వేముల రామకృష్ణ తీవ్ర విమర్శలు చేశారు. "ప్రస్తుతం 14 లక్షల 75 వేల మంది విద్యార్థుల భవిష్యత్తు గాలిలో దీపంలా మారింది. ప్రభుత్వం వైఖరి మార్చుకోకపోతే త్వరలో లక్షలాది మంది విద్యార్థులతో విద్యార్థి మార్చ్ నిర్వహిస్తాం," అని రామకృష్ణ హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా రూ. 9 వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు కట్టలేక ఉన్నత విద్యకు దూరమవుతున్న విద్యార్థులు రోజురోజుకు పెరుగుతున్నారని ఆయన తెలిపారు. "ఫీజు రీయింబర్స్మెంట్పై ఆంక్షలు, కోతలు కాదు. మంత్రులు, ఎమ్మెల్యేలు, చైర్మన్ల జీతాల్లో కోతలు విధించండి," అని ఆయన డిమాండ్ చేశారు.

## తాండూరు వద్ద సిమెంట్ లారీని ఢీకొన్న కర్ణాటక ఆర్టీసి బస్సు

### ఈ ప్రమాదంలో పలువురికి గాయాలు

హైదరాబాద్ పెన్ పవర్: వికారాబాద్ జిల్లా తాండూరు వద్ద మరో కర్ణాటక ఆర్టీసి బస్సుకు ప్రమాదం జరిగింది. కరణ్ కోట్ సమీపంలో ఎదురుగా వస్తున్న సిమెంట్ లారీని కర్ణాటక ఆర్టీసి బస్సు ఢీకొంది. గుల్బర్గా నుంచి తాండూరు వైపు వస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో డ్రైవర్, కండక్టర్ కు స్వల్ప గాయాలవ్వగా, ఓ ప్రయాణికుడికి తలకు గాయం అయింది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపడుతున్నారు. వాహనాలను పక్కకు పోలీసులు తొలగించారు. బస్సు ప్రమాదాలు ఒకదానికొకటి వరుసగా జరుగుతుండడంతో తీవ్రంగా ఆశ్చర్యానికి, ఆవేదనకు గురిచేస్తున్నాయని పోలీసులు చెబుతున్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు

### తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్ పెన్ పవర్:స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ఈ నెల 24వ తేదీ లోపు ఎన్నికల తేదీ ప్రకటించాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-ఇ ప్రకారం పంచాయతీల కాల పరిమితి ముగిసిన ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి. తాము బీసీ రిజర్వేషన్ల పట్ల మాత్రమే అభ్యంతరం తెలిపాం, ఎన్నికల నిర్వహణకు ఎలాంటి అభ్యంతరం తెలుపలేదు. బీసీ రిజర్వేషన్ గ్రామాలను పక్కనపెట్టి మిగతా గ్రామాలకు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపిన ఎస్ఈసీ. అలా విభజించి నిర్వహించడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నెల 24వ తేదీలోపు ఎన్నికల తేదీ ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది.

# వై.ఎస్ ఆర్ ఆశయానికి తూట్లు పొడిచేలా రేవంత్ పాలన

- నాడు ఉద్యమం కు స్థానిక వేదికలు విద్యా సంస్థలు
- విద్యాసంస్థలను భయభ్రాంతులకు గురి చేస్తే అగ్నికి ఆజ్యం పోసినట్లే.
- అందాల పోటీలపై ఉన్న ప్రేమ, భవిష్యత్ యువతరం పై లేదా?
- తక్షణమే ఫీజు రియాంబర్స్ బకాయిలు విడుదల చెయ్యాలి.
- జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత




హైదరాబాద్ పెన్ పవర్:
స్వర్గీయ మాజీ ఉమ్మడి రాష్ట్ర సీఎం వై.ఎస్ ఆర్ ఆశయానికి తూట్లు పొడిచేలా, కాంగ్రెస్ పార్టీ ఆరాంభించిన పథకం ను నీరుగార్చేలా కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నం చెయ్యడం విడ్డురంగా ఉందని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ విమర్శించారు. ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలు విడుదల చెయ్యాలని రాష్ట్రంలోని డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్యలు ఇచ్చిన నిరవధిక బంద్ కార్యక్రమంలో భాగంగా వివిధ కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకులు పట్టణంలోని స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన అనంతరం, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసన కు సంఘీభావంగా జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత-సురేష్ బీఆర్ఎస్ పార్టీ పక్షాన సంఘీభావం ప్రకటించారు. అనంతరం దావ వసంత మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యంతో విద్యార్థుల, యాజమాన్యం భవిష్యత్ ప్రశ్నర్ధకంగా మారిందన్నారు. స్కాలర్షిప్,ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల కోసం రాష్ట్రంలో కళాశాలలు నిరవధిక బంద్ పాటించడం,కళాశాల యాజమాన్యలు, అధ్యాపకులు రోడ్డు మీదికి రావడం దురదృష్టకరం అన్నారు.ఇప్పటికే ఇస్తామన్న రూ. 1200 కోట్లకు టోకెన్ ల నిధులు విడుదల చేసి, ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఇప్పటికే యాజమాన్యలు పలుమార్లు విజ్ఞప్తి చేసిన, రెండు సార్లు బంద్ ప్రకటించిన హామీ అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వం నిరంకుశ ధోరణి తో విద్యార్థులు విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విధానంతో ఉన్నత చదువులు చదువుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పెండింగ్ నిధులు విడుదల చెయ్యలేని అసమర్ద ప్రభుత్వం కళాశాలలపై విజిలెన్స్ దాడులు, తనిఖీ ల పేరుతో యాజమాన్యలను భయభ్రాతులకు గురి చెయ్యడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం అనాలోచిత విధానం వల్లనే రాష్ట్రంలో విద్యార్థుల దుస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. ప్రభుత్వం కు విద్య వ్యవస్థ పై ముందుచూపు, స్పష్టమైన ప్రణాళిక, చిత్త శుద్ది లేకపోవడనే ప్రధాన కారణం అన్నారు. సాక్ష్యత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతిలో విద్య వ్యవస్థ ఉండి, విద్యార్థుల భవిష్యత్ తో ఆటలు ఆడడం దుర్మార్గకరం అన్నారు. అణచివేతలతో, అధికారం తో భయపెట్టాలని చుస్తే, అగ్నికి ఆజ్యం పోసినట్టే అవుతుందని ప్రభుత్వం గ్రహించాలన్నారు. ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికైనా కళ్ళు తెరవాలన్నారు. జగిత్యాల జిల్లాలో సుమారు రూ. 70-100 కోట్ల వరకు నిధులు పెండింగ్ లో ఉన్నాయని, రాష్ట్రం లో సుమారు 10 వేల కోట్ల వరకు ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్షిప్ లు చేరాయన్నారు. జిల్లాల వారీగా,యూనిట్ ప్రాతిపదికన,ముందస్తు ప్రణాళిక తో నిధులు విడుదల చేసే ఆలోచన కూడా ప్రభుత్వం చెయ్యడం లేదని విమర్శించారు.ఇప్పటికే జగిత్యాల జిల్లాలో 10 కళాశాలలు ఆర్థిక ఇబ్బందులతో మూతబడి ఉన్నాయని,ప్రస్తుతం 11 కళాశాలలు ఆర్థిక ఇబ్బందితో కొట్టుమిట్టడుతూ కళాశాలలు నడిపిస్తున్నాయన్నారు. ప్రభుత్వం విధానంతో అవి కూడా మూత పడే పరిస్థితి తీసుకురావద్దని ప్రభుత్వం కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కనీసం ప్రభుత్వం ఇచ్చిన రూ. 1200 టోకెన్ ల నిధులు విడుదల చేసి అయినా కళాశాలకు అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వం చొరవ చూపి, కళాశాలలు తెరుచుకునేందుకు కృషి చేయాలని, యాజమాన్యలకు అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడకపోతే విద్యార్థుల జీవితాలతో పాటు, యాజమాన్యం, అందులో పనిచేసే సిబ్బంది జీవితాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ప్రభుత్వం కళ్ళు తెరవాలని డిమాండ్ చేశారు. గత కేసీఆర్ పాలనలో ఏనాడూ ఇలాంటి దుస్థితి రాలేదని, అంతకు ముందున్న ప్రభుత్వ పథకాలను కొనసాగించడంతో పాటు, నూతన పథకాలకు శ్రీకారం చుట్టారని, కానీ రేవంత్ రెడ్డి తమ పార్టీ ప్రభుత్వం లో పెట్టిన పథకానే నిలిపివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం ప్రవీణ్, చింతల గంగాధర్,గంగిపెల్లి వేణు, పెండెం గంగాధర్,గాజుల శ్రీనివాస్, పట్నం అనురాధ, నీలి ప్రతాప్, ప్రణయ్ తో పాటు డిగ్రీ,పీజీ కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీఆర్ఏ వ్యవస్థ పునరుద్ధరణ అవసరం

హైదరాబాద్ పెన్ పవర్
:గ్రామస్థాయిలో ప్రభుత్వ ప్రాతినిధ్యం తగ్గిపోయిందని, మెరుగుపరచడానికి వీఆర్ఏ వ్యవస్థ పునరుద్ధరణ అవసరమని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో సోమవారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ని వీఆర్ఏలు మర్యాదపూర్వకంగా కలిశారు.తమ వీఆర్ఏ వ్యవస్థను పునరుద్ధరించాలంటూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలహీనపడిందని, ధరణి వ్యవస్థ కారణంగా భూ రికార్డుల్లో తారుమారులు జరిగి యాజమాన్య హక్కులపై వివాదాలు పెరిగాయని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రభుత్వం అంటే రెవెన్యూ యంత్రాంగమేనని, పంట నష్టాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు అండగా నిలిచేది వీఆర్ఏ లేనని ఆయన గుర్తుచేశారు.ప్రస్తుతం వీఆర్ఏ పోస్టులు రద్దు కావడంతో గ్రామస్థాయిలో ప్రభుత్వ ప్రాతినిధ్యం తగ్గిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చి భూ హక్కుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టింది. అదే విధంగా వీఆర్ఏ వ్యవస్థను కూడా పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని చెప్పారు.అలాగే, 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏలకు వారసుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పించే అంశాన్ని ముఖ్యమంత్రికి నివేదిస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో వీఆర్ఏ పోస్టులు తిరిగి ఏర్పాటు చేస్తే, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని జీవన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# శ్రమ దానంతో రోడ్డు పనులు చేస్తున్న ఆదివాసి గిరిజనలు



**హైదరాబాద్ పెన్ పవర్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం తమ్మింగుల పంచాయతీ వెదురుపల్లి చిట్టం గరువు గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి మరియు గ్రామస్తులతో నిరసన చేస్తూ డిమాండ్ చేస్తారు ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శిసాగిన చిరంజీవి మాట్లాడుతూ. చింతపల్లి మండలం తమెంగుల పంచాయతీ కి చెందిన వెదురుపల్లి చిట్టం గరువు గ్రామాలకు ఐదు కిలోమీటర్లు తారు రోడ్డు మంజూరు చేయాలని  సరైన రోడ్డు లేక ఆ రెండు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు గురి అవుతున్నారు అని ఆవేదన వ్యక్తంచేశారు వర్షాలు పడితే మట్టి రోడ్డు కావడంతో టూ వీలర్ వెహికల్స్ కూడా వెళ్లలేని పరిస్థితి అవుతుందని అలాగే ప్రభుత్వం తరపున జన్మన్ హౌసింగ్ సాంక్షన్ అయినప్పటికీ ఇల్లు కట్టుకోవటానికి కావలసిన మెటీరియల్ తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆ గ్రామంలో ఉన్నటువంటి హౌసింగ్ ఇల్లులు పనులుపూర్తి చేసుకోలేక పోతున్నారని మండిపడ్డారు అలాగే ఆ గ్రామంలో అనారోగ్యం తో బాధపడుతున్న వారికి సకాలంలో మెరుగైన పొందలేక చాలామంది చనిపోయినటువంటి పరిస్థితి ఉంది 2021 లో ఒక గర్భిణీ స్త్రీ గేమ్మెల దివ్య పురిటినపులతో బాధపడుతూ సకాలంలో వైద్యం అందించడానికి అంబులెన్స్ కు ఫోన్ చేసినప్పటికీ అంబులెన్స్ రాక వైద్య మందక మృతి చెందిందని ఈ మధ్యకాలంలో వర్షాలు బాగా పడడంతో ఎక్కడబడితే అక్కడ గుంతలు గుంతలుగా ఏర్పడడంతో గ్రామస్తులందరూ సమావేశం ఏర్పాటు చేసి ఒక తీర్మానం పెట్టి శ్రమ దానం తో రోడ్డు పనులు చేస్తున్నారని అని అన్నారు ఆ రోడ్డును ప్రభుత్వ అధికారులు లేదా రాజకీయ నాయకులు చొరవ తీసుకొని ఐదు కిలోమీటర్ల తారు రోడ్డు  వేయటానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగని చిరంజీవి డిమాండ్ చేస్తారు అలాగే ఆ గ్రామంలో గ్రామ పెద్దయినటువంటి గేమ్మెల దావీదు మాట్లాడుతూ మా గ్రామానికి సరైన రోడ్డు లేక అనేక ఇబ్బందులు గురి అవుతున్నాం మేము ఎన్నిసార్లు అధికారులకు రాజకీయ నాయకులకు విన్నవించుకున్న మా సమస్య పరిష్కారం చేయట్లేదు అనే ఉద్దేశంతో తాత్కిలికంగా శ్రమ ధానం తో రెండు గ్రామాల ప్రజలు మాట్లాడితీర్మానం చేసుకొని గుంతలు పడ్డ రోడ్డు మట్టి వేసుకోటం జరుగుతుందని ఈ పని ప్రారంభించి రెండు రోజులు అవుతుందని ఇంకా వారం రోజులు పట్టే అవకాశం ఉందని అని అన్నారు ఓట్ల కోసం అయితే అనేక మాయ మాటలు మీ గ్రామానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం అని చెప్పి మా గ్రామానికి వస్తారు ఓట్లు వేయించుకుంటారు ఆ తర్వాత మా గ్రామానికి మా ఓట్లతో గెలిచి పట్టించుకోవటం లేదు ఇకపైన మా రోడ్డు సమస్య అలాగే గ్రామంలో ఉన్నటువంటి సమస్యపై పట్టించుకోకుండా ఏ రాజకీయ నాయకులు మా గ్రామానికి వచ్చి ఓటు వారికి సరైన బుద్ధి చెప్తాం అవసరమైతే మా ఓట్లు వేయకుండా బహిష్కరిస్తామని అని అన్నారు ఇప్పటికైనా మా గ్రామానికి తారు రోడ్డు సాంక్షన్ చేసి రోడ్డు పనులు ప్రారంభించాలని అని అన్నారు ఈ కార్యక్రమానికి గ్రామస్తులు గేమ్మెల సురేష్ కుమార్ గేమ్మెల సత్తిబాబు.గేమ్మెల నాగేష్ గేమీల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అజారుద్దీన్ కు రెండు శాఖలు

**హైదరాబాద్ పెన్ పవర్:**
లంగాణలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలకు ముందు.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ కేబినెట్‌లోకి అజారుద్దీన్‌ను తీసుకుంది. గత నెల 31వ తేదీన తెలంగాణ మంత్రిగా మహమ్మద్ అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేయగా.. తాజాగా ఆయనకు శాఖలను కేటాయిస్తూ.. తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 31వ తేదీన.. రాజ్‌భవన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.. అజారుద్దీన్‌తో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అజారుద్దీన్‌కు 2 శాఖలను అప్పగించింది. మైనార్టీ సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ వంటి శాఖలను కేటాయిస్తూ తెలంగాణ సర్కార్ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని రోజులుగా మంత్రి వర్గ విస్తరణపై ఏఐసీసీలో తీవ్ర కసరత్తు జరగ్గా.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి దక్కింది. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అజారుద్దీన్‌కు అవకాశం లభించింది. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్‌లో 15 మంది మంత్రులుగా ఉండగా.. మరో ముగ్గరికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉంది. అయితే.. ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్ ఒక్కడికి మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించింది. అయితే రాష్ట్రంలో ఎప్పుడు కొత్త మంత్రివర్గం ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా ఒక్కరు కూడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం లేకుండా పోయింది. ఇక 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అజారుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి మాగంటి గోపీనాథ్ చేతిలో ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ పోటీ చేసేందుకు ఆయన సిద్ధం కాగా.. హైకమాండ్ బుజ్జగించి.. ఆ సీటును నవీన్ యాదవ్‌కు అప్పగించింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ముస్లిం మైనార్టీల ఓట్లు కీలకం కానున్న వేళ.. ఆయనకు మంత్రి పదవిని ఇచ్చింది. అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్ పేర్లను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసినా.. వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాననప్పటికీ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది.

## వరల్డ్ జస్టిస్ ప్రాజెక్ట్ రూల్ ఆఫ్ లా ఇండెక్స్-2025లో దిగజారిన ఇండియా ర్యాంకు

### 143 దేశాలకు గానూ గత ఏడాది 79వ స్థానంలో నిలిచిన భారత్..

**హైదరాబాద్ పెన్ పవర్:** మోదీ  పాలనలో దేశం తిరోగమనం చెందుతున్నది. దేశ ప్రగతికి కొలమానంగా నిలిచే పలు అంతర్జాతీయ సూచీల్లో భారత్ ర్యాంకు అంతకంతకూ దిగజారుతున్నది. తాజాగా విడుదలైన వరల్డ్ జస్టిస్ ప్రాజెక్ట్ రూల్ ఆఫ్ లా ఇండెక్స్-2025లో  ఇండియా ర్యాంకు మరింత పతనమైంది. 143 దేశాలకు గానూ గత ఏడాది 79వ స్థానంలో నిలిచిన భారత్.. ఈ ఏడాది ఏడు స్థానాలు దిగజారి 86వ ర్యాంకులో నిలిచింది. ప్రభుత్వ అధికారాలపై నియంత్రణలు, అవినీతి రాహిత్యం, ప్రభుత్వ పారదర్శకత, ప్రాథమిక హక్కులు, శాంతి భద్రతలు, చట్టాల అమలు వంటి అంశాలలో ఆయా దేశాలలో సాధించిన ప్రగతి ప్రాతిపదికన చట్టబద్ధ పాలన సూచీ రూపొందుతుంది. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూల్ ఆఫ్ లా ఇండెక్స్‌లో  భారత్ ర్యాంకు ఏటికేడు దిగజారుతూ వస్తున్నది. 2015లో ఓవరాల్ ర్యాంకింగ్స్‌లో భారత్ 57వ స్థానంలో ఉండగా, 2025కి 86వ ర్యాంకుకు దిగజారింది. ఇక అవినీతిరహిత దేశాల జాబితాలో గత ఏడాది 97వ స్థానంలో ఉండగా, ఈ ఏడాది 99వ స్థానానికి చేరింది. మోదీ పాలనలో దేశంలో ప్రజల ప్రాథమిక హక్కులు ఏ స్థితిలో ఉన్నాయో రుజువు చేసేందుకు ఈ ర్యాంకే నిదర్శనం. 2015లో భారత్ 62వ స్థానంలో ఉండగా, ఈ ఏడాది 103వ స్థానానికి పడిపోయింది. చట్టాల అమలు యంత్రాంగం పనితీరులోనూ శాంతి భద్రతల విషయంలో గత ఏడాది 98వ ర్యాంకులో ఉన్న భారత్ ఈ ఏడాది 105వ స్థానానికి పడిపోవడం క్షీణించిన శాంతి భద్రతల పరిస్థితికి అద్దంపడుతుంది. చట్టాల అమలు యంత్రాంగం పనితీరులో గత ఏడాది 78వ ర్యాంకులో ఉన్న భారత్ ఈ ఏడాది 79వ స్థానానికి పడిపోయి మోదీ ప్రభుత్వ వైఫల్యాలను బహిర్గతం చేసింది.

## మంత్రి అజారుద్దీన్ కు శాఖల కేటాయింపు

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఇటీవల మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అజారుద్దీన్ కు శాఖలు కేటాయించారు. మైనార్టీ వెల్ఫేర్ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ కేటాయించారు. ఇప్పటివరకు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో ఉంది. సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ అజారుద్దీన్ కు కేటాయించారు.

## సీఐ వేధింపులు.. మహిళ కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం...

**హైదరాబాద్ పెన్ పవర్:** కొత్తగూడెం పట్టణంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ అఖిల సీఐ జయశ్రీ వేధింపులు తట్టుకోలేక శుక్రవారం ఇంట్లో టాబ్లెట్లు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆసుపత్రికి తరలించగా చికిత్స అనంతరం కుటుంబీకులతో సీఐ తనను అంటరానివారిగా చూస్తున్నారని, తనతో మాట్లాడిన లేదా తాను ఎవరితోనైనా మాట్లాడిన బెదిరిస్తున్నారని ఆరోపించారు. దీంతో సోమవారం ఎక్సైజ్ ఆఫీస్ వద్ద ఆమె కుటుంబీకులు ధర్నా చేపట్టారు..

# నాగర్కర్నూల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## కారును ఢీకొట్టిన టిప్పర్..

## ఇద్దరు ప్రయాణికులకు తీవ్ర గాయాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**
నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం చెన్నారం స్టేజ్ వద్ద, అచ్చంపేట నుండి హైదరాబాద్ వెళ్తున్న కారును టిప్పర్ లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసం అవ్వగా, తీవ్ర గాయాలపాలైన మద్దెల రమ్య, ఆనంద్ అనే ఇద్దరిని ఆసుపత్రికి స్థానికులు తరలించారు.

# సర్వే ల్యాండ్ శాఖ కార్యకలాపాలపై కలెక్టర్ సమీక్ష



**సిద్దిపేట: పెన్ పవర్:**జిల్లా మరియు మండల సర్వే ల్యాండ్ శాఖ సంబంధించిన కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూభూ భారతీ అప్లికేషన్లు డిస్పోజల్ లో సర్వే అధికారుల పాత్ర కీలకం అని తెలిపారు. ఎఫ్ లైన్ పిటిషన్, ఆపిల్స్, డి మార్కెటింగ్ లు, ప్రజావాణి అప్లికేషన్స్ డిస్పోసెల్ ప్రక్రియ గూర్చి ఆరా తీసి గత కొంత కాలంగా పెండింగ్పిటిషన్లు ఒక ప్రణాళిక ప్రకారం ఫీల్డ్ వెరిఫై చేసి యుద్ధ ప్రాతిపదకన డిస్పోసెల్ చెయ్యాలని ఆదేశించారు. ప్రతి నెల మండల సర్వేయర్ లు ఆయా తహసిల్దార్ కు టూర్ డైరీ లు సమర్పించాలనీ తెలిపారు. టిజిఐఐసి

వాళ్లకు అందించిన ల్యాండ్ సర్వేయర్ శాఖలో పెండింగ్ అప్లికేషన్ డిస్పోసెల్ చేయాలి. గతంలోని జిల్లాకు సంబంధించిన సర్వే రికార్డులు అన్ని సేకరించుకుని భద్ర పరచుకోవాలనీ సర్వేల్యాండ్ ఏడి వినయ్ కుమార్ నుఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన అప్లికేషన్స్ ఫీల్డ్ వెరిఫై చేసి డిస్పోజల్ చెయ్యాలని తెలిపారు. కొత్తగా ఎంపికైన లైసెన్స్ సర్వేయర్ లను ఫీల్డ్ విసిట్ చేయించాలని మండల సర్వే అధికారులుపర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. సర్వే శాఖపైన ఉన్న అపోహలు అన్ని తొలగిస్తూ శ్రద్ధగా ప్రతి అధికారి విధులు సక్రమంగా నిర్వహించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని సర్వే శాఖలో పెండింగ్ అప్లికేషన్లు డిసెంబర్ లోపు డిస్పోజల్ చెయ్యాలని ఆదేశించారు.

# అలింకో ఉపకరణాలు సహాయక పరికరాలతో మేలు

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల:పెన్ పవర్:**ఇల్లంతకుంటలో అలింకో ఉపకర ణాలు సహాయక పరికరాల ఎంపిక శిబిరం పరిశీలన.ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన. అలింకో, ఏడీఐపీ, ఆర్వీవై ఆద్వర్యంలో దివ్యాంగులు, వృద్ధులకు సహాయ ఉపకరణాల పంపిణీకి నిర్వహిస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. అలింకో, ఏడీఐపీ, ఆర్వీవై ఆద్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న శిబిరాన్ని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, వృద్ధులకు ఎంపిక కోసం చేస్తున్న ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, వయో వృద్ధులు ఉపకరణాలు, సహాయక పరికరాల గుర్తింపు కోసము క్యాంపులు నిర్వహిస్తున్నారని వివరించారు. అర్హులందరూ పాల్గొనాలని సూచించారు. దివ్యాంగులు యూడీఐడీ కార్డ్ కోసం మొబైల్ లేదా మీ సేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు కేటాయించిన తేదీల్లో దవాఖానకు వెళ్లాలని, అక్కడ అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. దివ్యాంగులపై వివక్ష చూపవద్దని, అందరితో సమానంగా గౌరవించాలని పేర్కొన్నారు.

అర్హులకు పరికరాలు అందిస్తున్న అలింకో బాధ్యులను అభినందించారు. శిబిరాల్లో అర్హత సాధించిన వారికి చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్ళు, రోలెటర్స్, ఎం ఎస్ ఐ ఈ డీ కిట్-ఎం ఆర్ కిట్, స్మార్ట్ కేన్, అంధుల చేతి కర్ర, ఎల్ బో క్రచ్చేస్, అంధ విద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు సహాయక పరికరములు అందిస్తారని వెల్లడించారు. ట్రై పాడ్, టెట్రా ప్యాడ్,చేతి కర్రలు, వీల్ చైర్, వాకర్స్, వాష్ రూమ్ వీల్ చైర్, నడుం పట్టి, మెడ పట్టి, వినికిడి యంత్రాలు, ఫూట్ కేర్ యూనిట్, వాకింగ్ స్టిక్ విత్ సీట్, చంక కర్రలు, ఫోమ్ కుషన్, మోకాళ్ళ పట్టీలు, సహాయక పరికరములు ఇస్తారని తెలిపారు. దివ్యాంగులు, వృద్ధులు కావాల్సిన పత్రాలు వెంట తీసుకుని రావాలని సూచించారు.

ఈ నెల 6వ తేదీ గురువారం చందుర్తి రైతు వేదికలో, 7 వ తేదీన శుక్రవారం వేములవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయముల సముదాయంలో, 10వ తేదీన సోమవారం ముస్తాబాద్ రైతు వేదికలో, 11 వ తేదీన మంగళవారం సిరిసిల్ల సి.నా.రె. కళామందిరంలో శిబిరాలు నిర్వహిస్తారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.

శిబిరంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎంపీడీఓ శశికళ, తదితరులు పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర:**

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర అందుతుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో నిర్వహిస్తున్న ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు, కొనుగోళ్లు పరిశీలించారు. రైతులకు అన్ని వసతులు కల్పించాలని, తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి తరలించాలని అధికారులకు సూచించారు.

ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని వినియోగించుకోవాలిఅర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సాయాన్ని వినియోగించుకొని నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఇల్లంతకుంట లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో లబ్ధిదారులు తమ కలల ఇంటిని పూర్తి చేసుకోవాలని సూచించారు. సందర్శనలో గృహ నిర్మాణ శాఖ పీడీ శంకర్, ఎంపీడీఓ శశికళ, తదితరులు ఉన్నారు.

# సీతమ్మకు 40 లక్షల కానుక

**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణ భద్రాచలం ఆలయం.. దక్షిణాది అయోధ్యగా పేరు తెచ్చుకుంది. శ్రీరామనవమి సహా అన్ని ముఖ్య ఉత్సవాలను ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు. ఇక శ్రీరామ నవమి సందర్భంగా ఆలయంలో నిర్వహించేకళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు వేల సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. ప్రభుత్వం తరఫున ప్రత్యేకంగా పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం జరుగుతుంది. కళ్యాణోత్సవం వేళమాత్రమే కాక.. మిగతా రోజుల్లో కూడా పెద్ద సంఖ్యలో భక్తులు భద్రాద్రి తరలి వచ్చి శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకుంటారు. అలానే భారీ ఎత్తున కానుకలు సమర్పిస్తుంటారు. తాజాగా హైదరాబాద్కు చెందినదంపతులు సీతమ్మ వారికి అందమైన కానుక సమర్పించారు. దీని విలువ అక్షరాల రూ.40 లక్షలు. ఆ భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి అందమైన కానుక బహుకరించారు హైదరాబాద్ భక్తులు. నగరానికి చెందిన శంకర్నారాయణ-రాజ్యలక్ష్మి అనే దంపతులు 2 రోజుల కిందట ఈ కానుకను ఆలయ అధికారులకు అందించారు. సీతమ్మ వారు ఊరేగడానికి గాను.. రూ.40 లక్షల విలువైన రజత గజ వాహనాన్ని అందజేశారు. దాతలు అందించిన ఈ ఏనుగును సీతాదేవి ఊరేగింపు నిమిత్తం వినియోగిస్తామని ఆలయ అధికారులు తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఈ గజ వాహనాన్ని ఆవిష్కరించారు. 31 కిలోల వెండి కవచంతో.. ఈఏనుగు విగ్రహాన్ని దైవత్వం ఉట్టిపడేలా తయారు చేశారు.ఈ ఏనుగు తయారీ కోసం టేకు కర్ర, వెండిని వినియోగించారు నిపుణులు. ముందుగా 80 కిలోల నాణ్యమైన టేకు కర్రతో ఏనుగు ఆకారాన్ని తయారు చేశారు. ఆ తర్వాత దానిపై 31 కిలోల వెండి కవచాన్ని అలంకరించారు. ఏనుగు తొండం, కళ్లు, చెవులు, కొమ్ములు, పాదాలు ఇలా ప్రతీది ఆధ్యాత్మికత ఉట్టిపడేలా దీన్ని తీర్చి దిద్దారు. భద్రాద్రి ఆలయంలో.. ఏవైనా ముఖ్య ఉత్సవాలు నిర్వహించే సమయంలో.. రాములవారిని భక్త రామదాసు తయారు చేయించిన

వాహనాలపై ఊరేగిస్తున్నారు.అయితే సీతమ్మవారి ఊరేగింపు కోసం కూడా ప్రత్యేకంగా వాహనాలు ఉన్నప్పటికీ.. శోభాయాత్రకు వేంచేసినప్పుడు మాత్రం అమ్మవారు.. పూర్తిస్థాయిలో భక్తులకు కనిపించడం లేదు.

ఈక్రమంలో తాజాగా వచ్చిన గజ వాహనంతో ఈ ఇబ్బంది తొలగిపోతుందని భావిస్తున్నారు. సీతమ్మ వారు ఈ అందమైన ఏనుగు మీద ఎక్కి ఊరేగే దృశ్యాలు భక్తులకు కన్నులపండుగ చేస్తాయని.. ఈ ఏనుగు మీద ఊరేగే వేళ.. అమ్మవారు మరింత దైవత్వం ఉట్టిపడేలా దర్శనమిస్తారని ఆలయ సిబ్బంది తెలిపారు. ఈ కానుకపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# హీరోల బిల్డప్‌పై బండ్ల గణేష్ కామెంట్స్.. టార్గెట్ విజయ్ దేవరకొండ?

**హైదరాబాద్ పెన్ పవర్:**సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ అంటే తెలుగు ప్రేక్షకులలో తెలియని వారుండరు. ఆయన స్టేజిపై ప్రసంగిస్తున్నారంటే నవ్వులకు, సంచలనాలకు కొదవ ఉండదు. ఆయన మాటలు , ఎలివేషన్లు అన్నీ ఒక్కసారిగా వైరల్ అవుతుంటాయి. లేటెస్ట్ గా హీరో కిరణ్ అబ్బవరం నటించిన K–ర్యాంప్' విజయోత్సవ సభలో బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి. సినీ ఇండస్ట్రీతో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. అభిమానుల మధ్య మాటల యుద్ధానికి తెరతీశాయి. K–ర్యాంప్' ఈవెంట్‌లో కిరణ్ అబ్బవరంను వేదికపైకి పిలిచిన బండ్ల గణేష్.. నేటితరం కొంతమంది హీరోల 'ఈగో' గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. కిరణ్‌ను మెచ్చుకుంటూ, ఆయన నిరాడంబరతను మెగాస్టార్ చిరంజీవి తొలిరోజులతో పోల్చారు. కొంతమంది ఒక్క సినిమా హిట్టయితే చాలు అర్ధరాత్రి కళ్లద్దాలు పెట్టుకుని, లూజ్ ప్యాంట్లు, కొత్త చెప్పులు వేసుకుని, నెత్తి మీద క్యాప్ పెట్టుకుని సూపర్‌స్టార్‌లా బిల్డప్ ఇస్తుంటారు. 'వాట్సాప్.. వాట్సాప్.. ఏం కావాలి?' అని మాట్లాడుతారు. కానీ కిరణ్‌ను చూడండి. ఎన్ని హిట్స్ కొట్టినా ఒదిగి ఉన్నాడు. ఇతను చిరంజీవి గారిని గుర్తు చేస్తున్నాడు అంటూ వ్యాఖ్యానించారు.



సినిమాను నమ్ముకున్న ఎవరూ నిరాశ చెందరని, కష్టం, నిజాయితీ ఉంటేనే విజయం వస్తుంది. వాట్సాప్ అంటే హిట్టు రాదు అని బండ్ల గణేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలు నేరుగా హీరో విజయ్ దేవరకొండనే టార్గెట్ చేశాయని నెటిజన్లు, సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఎందుకంటే, విజయ్ తన స్టైల్‌లో భాగంగా లూజ్ ప్యాంట్లు, క్యాప్స్ ఎక్కువగా ధరిస్తారు. ప్రమోషన్లలో 'వాట్సాప్' అనే పదాన్ని తరచుగా వాడతారని సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది.

**గతం నుంచి కొనసాగుతున్న పోరు!**

బండ్ల గణేష్, విజయ్ దేవరకొండ మధ్య పరోక్ష విమర్శల పర్వం ఇదే తొలిసారి కాదు. కొద్ది నెలల క్రితం 'లిటిల్ హార్ట్స్' ఈవెంట్‌లో బండ్ల గణేష్ మాట్లాడుతూ.. యువ నటుడు మౌళిని ఉద్దేశించి 'విజయ్ నీకు %=ఔణ్% షర్ట్స్ ఇచ్చినా, మహేష్ బాబు నీ గురించి ట్వీట్ చేసినా, ఇవన్నీ నమ్మకు. ఇండస్ట్రీలో ఇదంతా మాయ' అని సలహా ఇచ్చారు. ఆ తర్వాత ఒక ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ దీనికి కౌంటర్‌గా బదులిచ్చారు. 'ఎవరి సలహాలనూ మనసుకు తీసుకోవద్దు. మీ తల్లిదండ్రులను సంతోషపెట్టడమే జీవితంలో అతిపెద్ద విజయం. మీ తల్లిదండ్రులు పెట్టిన పేరు 'మౌళీ' ఆ మౌళీనే వెలిగిపోవాలి, ఇంకెవరిలానూ ఉండాలని ఆలోచించొద్దు అని విజయ్, పరోక్షంగా బండ్ల గణేష్ వ్యాఖ్యలను కొట్టిపారేశారు.

**విజయ్ ఫ్యాన్స్ ఆగ్రహం**

K–ర్యాంప్' ఈవెంట్ క్లిప్ వైరల్ అవ్వడంతో విజయ్ దేవరకొండ అభిమానులు బండ్ల గణేష్‌పై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. 'ఈర్ష్యతో విజయ్‌ని విమర్శించి, ఇప్పుడు కిరణ్ అబ్బవరం, తేజ సజ్జాల వెనుక పడుతున్నారు. డేట్స్ దొరక్కపోతే మళ్లీ ఇంకో హీరో దగ్గర ఇదే చేస్తారు అని ఒక అభిమాని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరొకరు, 'నిజాయితీ, సౌమ్యతకు పేరుగాంచిన విజయ్‌ని టార్గెట్ చేయడం కంటే, పరిశ్రమలోని నిజమైన సమస్యలపై బండ్లన్న దృష్టి పెడితే బాగుంటుంది అని కామెంట్ చేశారు.

విజయ్‌కి ఫ్లాప్‌లు రావడంతోనే బండ్ల గణేష్ ఇలా విమర్శిస్తున్నారని.. హిట్స్ ఉన్నప్పుడు పొగిడి, ఇప్పుడు ఫ్లాప్స్ వస్తే అవమానించడం తప్పు అని ఇంకొకరు మండిపడ్డారు. బండ్ల గణేష్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం, దానిపై హీరోలు, అభిమానులు కౌంటర్లు ఇవ్వడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం రాహుల్ సంకృత్యాన్ పీరియాడిక్ ఫిల్మ్‌లో నటిస్తున్నారు. మరి ఈ వివాదం ఇంతటితో ముగుస్తుందో లేదో చూడాలి.

# వాకింగ్ లేదా రన్నింగ్ : కొవ్వు తగ్గడంలో ఏది బెస్ట్ ?

# నిపుణులు ఎం చెబుతున్నారంటే..?

**హైదరాబాద్ పెన్ పవర్:**మీరు బరువు తగ్గాలని చూస్తున్నారా... ముఖ్యంగా ఆకలిని కంట్రోల్లో పెట్టుకుంటూ, శరీర కొవ్వు(%ఎశీసఎ టఫ్%) తగ్గడానికి పరుగు కంటే నడకే ఎక్కువ ప్రభావం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. డాక్టర్ కునాల్ సూద్ చెప్పిన ప్రకారం మీరు పరుగెత్తినప్పుడు, మీ శరీరం శక్తి కోసం ఎక్కువగా కార్బోహైడ్రేట్లను వాడుకుంటుంది. పరుగు కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్)ను పెంచుతుంది, దీనివల్ల చక్కెర (కార్బోహైడ్రేట్) తినాలనే కోరిక పెరుగుతుంది. పరుగు కొవ్వు తగ్గడానికి మంచిది కాకపోవచ్చు, పరుగులో నిమిషానికి ఎక్కువ కేలరీలు ఖర్చవుతాయన్నది నిజమే.. కానీ దానివల్ల కొన్ని సమస్యలు కూడా వస్తాయి. పరుగు వల్ల కార్టిసాల్ పెరిగి, మీకు ఆకలి ఎక్కువై ఆ తర్వాత ఎక్కువగా తినే అవకాశం ఉంటుంది. డాక్టర్ సూద్ చెప్పినట్లు, కార్టిసాల్ ఎక్కువగా ఉన్నప్పుడు, శరీరం కొవ్వును వదలడానికి ఇష్టపడదు. ఈ ఒత్తిడి జీవక్రియను నెమ్మదిస్తుంది, పొట్ట చుట్టూ కొవ్వు చేరడానికి




కారణమవుతుంది. జర్నల్ ఆఫ్ ఎండోక్రినాలజీ అండ్ మెటబాలిజంలో వచ్చిన పరిశోధన ప్రకారం, అధిక తీవ్రతతో చేసే వ్యాయామాలు అంటే పరుగు వంటివి 24 గంటల వరకు కార్టిసాల్ స్థాయిలను పెంచుతాయి. నడక మీ హార్ట్ బీట్ రేటును 'కొవ్వును కాల్చే జోన్' లో ఉంచుతుంది. మీ శరీరం శక్తి కోసం కార్బోహైడ్రేట్ల కంటే, నిల్వ ఉన్న కొవ్వును ఎక్కువగా ఉపయోగిస్తుంది. నడక తక్కువ ప్రభావం చూపడం వల్ల, అది కార్టిసాల్‌ను అంతగా పెంచదు. మీరు కేలరీలు బర్న్ చేస్తారు, కానీ శరీరానికి సున్నితంగా ఉండే విధంగా అని డాక్టర్ సూద్ చెబుతన్నారు. ఈ సున్నితమైన వ్యాయామం వల్ల మీరు వారాల పాటు కాకుండా, నెలల తరబడి స్థిరంగా చేయవచ్చు. ఇది ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరుస్తుంది ఇంకా ఆకలి హార్మోన్లను నియంత్రించి, ఆ తర్వాత చక్కెర పదార్థాల కోరికలను తగ్గిస్తుంది. ఒబేసిటీ రివ్యూస్ జర్నల్‌లో వచ్చిన 2023 రివ్యూ ప్రకారం, మితమైన నడక కొవ్వు కరిగే తీరును మెరుగుపరుస్తుంది.

పరుగు కంటే నడకకు ఉన్న అతిపెద్ద ప్రయోజనం ప్రతిరోజు కంటిన్యూ చేయడం. ఇందుకు మీకు కాస్ట్లీ షూలాంటివి అవసరం లేదు. కావలసింది ప్రతిరోజు కొంత టైం. ఫిట్‌నెస్ నిపుణులందరూ చెప్పేదేమిటంటే మీరు ప్రతిరోజూ చేసే వ్యాయామమే బెస్ట్. రోజు నడక అలవాటు ఆందోళనను తగ్గించి, మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ద

గుండె ఆరోగ్యానికి (Cardiovascular Endurance) ఇంకా తక్కువ సమయంలో ఎక్కువ పని చేయడానికి పరుగు ఇప్పటికీ మంచిదే. మీకు కీళ్ల సమస్యలు లేకపోతే, రెండు చేయడం కూడా మంచిది. అంటే వారానికి రెండు, మూడు రోజులు పరుగెత్తి, మిగిలిన రోజుల్లో నడవండి. ఇది ఒత్తిడి పెంచకుండా స్టామినా పెంచుతుంది.

కొవ్వు తగ్గడం అనేది వేగంగా పరిగెత్తే స్ప్రింట్ కాదు, ఒక మారథాన్ లాంటిది. నడకతో మీకు అంత చెమట పట్టకపోవచ్చు, కానీ మీ హార్మోన్లను ప్రశాంతంగా, జీవక్రియను స్థిరంగా ఉంచుతుంది. డాక్టర్ సూద్ చెప్పినట్లు పరుగు ఎక్కువ కేలరీలు బర్న్ చేసినా, నడక కొవ్వును మరింత బర్న్ చేయడానికి సహాయపడుతుంది,